గౌరవనీయులైన శ్రీ జస్టిస్ ఎ. రామలింగేశ్వరరావు

సివిల్ రివిజన్ పిటిషన్ నెం.314/2014

**ఉత్తర్వు:-**

V అదనపు జిల్లా జడ్జి, కరీంనగర్ కోర్టులోని ఓ.ఎస్.నెం.15/2006లో పిటిషనర్లు వాదులు.

అవి తన తల్లి సేకరించిన ఆస్తి అని మరియు ఆమె వీలునామా వ్రాయక చనిపోయిన కారణంపై దావా ఎ మరియు బి షెడ్యూల్ ఆస్తుల విభజన కోరుతూ రాజ మల్లయ అని అతడు సదరు దావాలో దాఖలు చేశాడు. వాదుల సాక్ష్యం పూర్తి అయినది మొదటి ప్రతివాది పరీక్షింపబడెను.రెండవ ప్రతివాదికి  పరీక్షించు సమయంలో అసలు వాది చనిపోయిన తరువాత ప్లైంట్ లో సవరణను కొరకుండా సి షెడ్యూల్ ఆస్తిని చేర్చవలనని ప్లైంట్ సవరణను కోరుతూ వాది ఐ.ఎ.నెం. 415/2013 దాఖలు చేసెను. ప్రతివాదులచే సదరు దరఖాస్తు వ్యతిరేకించిబడినది.వాదలనను పరిగణించుచు క్రింది కోర్టు తేది.29-11-2013 ఉత్తర్వు ద్వారా దరఖాస్తు కొట్టివేయబడినది.దానిన్ని సవాల్ చేస్తూ ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశాడు.

దరఖాస్తుకు దన్నుగా వేసిన ప్రమాణ పత్రములో (ఎఫ్ఫిడవిట్) మొదటి ప్రతివాది పేరుమీద హైదరాబాద్ లోని సికింద్రాబాద్ లోని మెట్టుగూడలో ఇంటి సంఖ్య. 3-8-388/6/261 నెంబర్ గల స్థిరాస్తిని మొదటి ప్రతివాది పేరు మీద వారి అమ్మమ్మ కొనుగోలు చేసినటు పిటిషనర్లకు తెలిసినట్లు మరియు చెప్పినటువంటి అస్తి వాళ్ళ

అమ్మమ్మ ఉమ్మడి కుటుంబ నిదులతో కొనుగోళ్ళు చేసిందని దరఖాస్తును బలంగా అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఆ ప్రకారంగా, ప్రస్తుత విభజన దావాలో ఆ ఆస్థిని చేర్చాలని కోరారు. దీనిని రెండవ ప్రతివాది వ్యతిరేకించారు మొదటి ప్రతివాది, హైదరాబాదులో అతడు చదువుతున్నపుడు, బషీర్ బగ్, హైదరాబాదులోని ఎన్. రాజశ్వర రావుతో స్నేహం ఏర్పడినదని, అతను న్యాయవాదిగా వృత్తిలో ఉండగా తన పక్షమున ఆయన ప్రేమ మరియు అభిమనంతో మొదటి ప్రతివాదికి దాన పత్రము అమలు పర్చెను. తేది.26-11-1992 దాన పత్ర ఆధారంగా ఆస్తిని బదిలీ చేయడాని ఒప్పుకొనుచు అసలు యజమాని డాక్యుమెంట్లను అమలు పరిచాడు.తర్వాత తేది.15-04-1997 అనుమతులు పొందిన డి.సంఖ్య.12-8-388/6/26 గల ఇంటిని మొదటి ప్రతివాది నిర్మించాడు.

> 2006వ సంవత్సరంలో దావా చేశారు. మరియు 1997 వ సంవత్సరంలో మొదటి ప్రతివాది ఇంటిని నిర్మించాడు.తదుపరి కాలంలో చనిపోయిన అసలు వాదికి ఇది ఇప్పుడు సి షెడ్యూల్ ఆస్తిగా ఈ ఇల్లు ఉన్న విషయం తెలిసి ఉండును. చేరవలసిందిగా కోరుతున్న పిటిషనుకు మద్దతుగా అఫిడవిట్ లో పేర్కొన్న ఇంటి నెంబరు మరియు కౌంటరులో ప్రస్తావించిన ఇంటి నెంబరు సరిపోవుట లేదు.వాది యొక్క సాక్ష్యం ముగిసిన అనంతరం సవరణల కోసం దాఖలు చేసిన పిటిషనర్ వేయుటకు ఎలాంటి వివరణ లేదు, తర్వాత దావా పత్రములో వాదులు ఎలాంటి సవరణలు కోరలేదు కేవలం 'సి' షెడ్యూల్ అస్తి చేర్చుటకు తప్ప దిగువ న్యాయస్థానం ఈ క్రింది పరిశీలనలో దరఖాస్తును కొట్టివేసింది.
>
> ప్రతిపాదిత ఆస్తికి సంబంధించి మొదటి ప్రతివాదిపై తన ఆరోపణకు పేర్కొనటి అస్తి ప్రాధమికంగా వారి అమ్మమ్మ కొనుగోలు చేసిందని రుజువు చేసేందుకు పిటిషనర్ ఏ పత్రాన్ని కూడా సమర్పించలేదు.
>
> అయితే అతని వాదనకు మద్దతుగా మొదటి ప్రతివాది, దాన ప్రతి కాపీని దాఖలు

చేశాడు మరియు కోర్టును సంతృప్తి పరచడానికి దాని క్రమబద్ధీకరణ కాపీ, దీని నుండి ఇది ప్రాధమికంగా కనిపిస్తుంది. ఎన్. రాజశ్వర రావు నుండి ప్రాతిపదిత అస్తి మొదటి ప్రతివాది ద్వారా దాన ప్రతి ఆధారంగా పొందబడుతుంది. అందువల్ల పై నిర్ణయంలో పేర్కొన్న సూత్రం కేసుకు వర్తించదని నేను భావిస్తున్నాను. మరియు ప్రతిపాదిత సవరణ మొదటి ప్రతివాది కేసును హాని జరుగుతుందని మరియు వాస్తవాలు, నివేదించబడిన నిర్ణయంలో కేసు యొక్క పరిస్థితులు, కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులకు భిన్నంగా ఉంటాయి.అందువలన ఈ దావాలో విచారణ ఇప్పటికే ప్రారంభమైనందున పిటిషనర్ కోరిన ప్రతిపాదిత సవరణను ఈ దశలో ఆమోదించలేమని నా అభిప్రాయం మరియు వాదుల తరపున సాక్ష్యాలు ముగించబడినవి మరియు రెండవ ప్రతివాది డి.డబ్ల్యు.1గా పరీక్షించబడుతాడు మరియు ఆమె ఎక్స్.బి.1 నుండి బి.41 గా గుర్తించబడింది మరియు వాడి ద్వారా డి.డబ్ల్యు.1 యొక్క ప్రతిపరీక్ష కోసం అభ్యర్ధన పై దావా వేయబడింది.

కేసు యొక్క వాస్తవ పరిస్థితులలో కలుగ చేసుకొనుటకు విచారణ న్యాయస్థానం యొక్క విచక్షణాధికారం కలుగజేసుకునే అవసరం లేదని నా అభిప్రాయము.

తదనుగుణంగా , ఈ సివిల్ రివిజన్ పిటిషన్ కొట్టివేయబడింది. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు. మిస్లేనియస్ పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్న అవి కొట్టివేయబడుతాయి.

---

**ఏ.రామలింగేశ్వరరావు, న్యాయమూర్తి**

**21, జనవరి 2016**